## పాఠం 13

# ఇశ్రాయేలు యొక్క అన్య విధానాలను ఖండించడము (హోషేయ 13)

హోషేయ ఇశ్రాయేలులో ప్రకటిస్తున్నప్పుడు దేవుని నుండి తిరిగిపోయి అన్యదేవతారాధనలో నున్న గర్విష్టులైన ధనికులతో అతడు మాట్లాడతున్నాడు. కాబట్టి, దేవుడు వారిని నాశనం చేయనున్నాడని అతడు చెప్తున్నాడు.

### నాశనము మరణానికి దారి తీస్తుంది (13:1-3)

> 1ఎఫ్రాయిము మాటలాడినప్పుడు భయము కలిగెను; అతడు ఇశ్రాయేలువారిలో తన్ను గొప్ప చేసికొనెను; తరువాత బయలు దేవతనుబట్టి అపరాధియై అతడు నాశనమొందెను. 2ఇప్పుడు వారు పాపము పెంపుచేయుదురు, తమకు తోచినట్లు వెండితో విగ్రహములను పోతపోయుదురు, అదంతయు పనివారు చేయు పనియే, వాటికి బలులను అర్పించువారు- దూడలను ముద్దుపెట్టుకొనుడని చెప్పుదురు. 3కాబట్టి వారు ఉదయమున కనబడు మేఘమువలెను పెందలకడ గతించు ప్రాతఃకాలపు మంచువలె నుందురు; కళ్లములోనుండి గాలి యెగురుగొట్టు పొట్టువలెను, కిటికీలోగుండ పోవు పొగవలె నుందురు.

13:1లో హోషేయ ఎఫ్రాయిము బలము, అధికారం గల దినములను వివరిస్తున్నాడు. ఇశ్రాయేలులో ఆధిక్యం గల గోత్రముగా[1] ఎఫ్రాయిము ఇతర గోత్రముల వారిలో భయము కల్గించాడు. పెద్ద గోత్రముగా “ఎఫ్రాయిము మాటలాడినప్పుడు,” వారందరిలో భయము కలిగింది అతడు ఇశ్రాయేలు వారిలో తన్ను “గొప్ప చేసుకుని,” బలవంతునిగా, గర్వాంధునిగా ఎదిగాడు.

ఇప్పుడు ఎఫ్రాయిము శక్తింత పోయింది. “అతడు అపరాధియై నాశన మొందెను.” హోషేయ చెప్తున్నాడు. ఈ గోత్రము వారు ఎలా తప్పు చేశారు? వారు కనానీయులు దేవతయైన “బయలు,” వైపు తిరిగి తిరిగి విగ్రహారాధన చేశారు. దీని వలన ప్రజలు ఆత్మీయంగా చనిపోయారు. వారు దేవునికి దూరమైపోయారు. ఇక్కడ ప్రవక్త అలంకార రూపంలో మాట్లాడుతున్నాడు, భవిష్యత్తును గురించి ఇప్పుడే జరిగినట్లు మాట్లాడుతున్నాడు.[2]

ఇశ్రాయేలు దేవుని నుండి వెనుదిరిగి పోయిన దానిని హోషేయ వివరిస్తున్నాడు. వారు దేవున్ని విడిచి బయలు వైపు తిరిగి వారి పాపమును “మరింతగా పెంపు చేసుకుంటూ” పనివారు చేతిపనిగా తమకు తోచినట్లు వెండితో విగ్రహములను చేసుకుంటూ వాటికి బలులను అర్పిస్తూ “దూడలను ముద్దుపెట్టుకుందము రండి” అని వారు చెప్పుకుంటున్నారు (13:2).[3] తన మాటల్లోనున్న కాఠిన్యాన్ని తన ప్రజలు తెలుసుకోవాలనే ఇలా అనియుంటాడు: ఈ విగ్రహాలను - “నిపుణతతో వారు నిర్మించారు,” ప్రజలు తమ చేతులతో నిర్మించిన వాటికే వారు సాష్టాంగపడుతున్నారు!

ఇశ్రాయేలు యొక్క విగ్రహారాధన ఫలితంగా వారు "ఉదయమున కనబడు మేఘమువలెను," "మంచువలె," "పొట్టువలె," "పొగవలె" ఉంటారు (13:3). వీటన్నిటిలోనూ ఒకటే కనబడుతుంది. అది స్వల్పకాల ఉనికి లేదా జీవం. అవి వెంటనే గతించపోతాయి. అదే విధంగా ఇశ్రాయేలు ఉనికి కూడ విప్తకాలం పాటు ఉండేదే; దేశం త్వరలో నాశనం కానుంది.

## గర్వము నాశనమునకు దారి తీస్తుంది (13:4-9)

> 4మీరు ఐగుప్తుదేశములోనుండి వచ్చినది మొదలుకొని యెహోవానగు నేనే మీ దేవుడను; నన్ను తప్ప నీవు ఏ దేవునిని ఎరుగవు, నేను తప్ప రక్షకుడును లేడు. 5మహా యెండకు కాలిన అరణ్యములోనుండి నిన్ను స్నేహించినవాడను నేనే. 6తరువాత వారికి మేత దొరకగా వారు తిని తృప్తిపొందిరి; తృప్తిపొంది గర్వించి నన్ను మరచిరి.

ఇశ్రాయేలు భవిష్యత్తులో ఎలా ఉండనుంది అన్న విషయమునకు విరుద్ధంగా, ఇశ్రాయేలునకు ఎంతో ధనిక స్వాస్థ్యముంది. ఆయన ఇశ్రాయేలును ఐగుప్తు దేశములో నుండి నడపించినది మొదలు ఆయనే వారికి దేవుడుగా నున్నాడు[4] (13:4). ఆ సమయంలోనే నేను తప్ప వేరొక దేవుడు మీకుండకూడదు (నిర్గమకాండము 20:3) అని ఆజ్ఞాపించాడు. దేవుడొక్కడే వారిని ఐగుప్తు బానిసత్వం నుండి విడిపించి "అరణ్యములో"[5] (13:5), వారిని కాపాడి కరువులో వారికి తోడైయుండి నీరు, ఆహారం, కాపుదలను ఇచ్చినందుకు వారు ఆయన ఆజ్ఞకు సంతోషంగా లోబడి యుండాల్సింది. దేవుడు వారికి ఎంతో చేసియుండగా వారెందుకు అయన్ను గాకుండా బయలును ఆరాధించుటకు నిశ్చయించుకున్నారు?

దేవుడు వారి యెడల ఎంతో జరిగించగా, ఇశ్రాయేలు ఎందుకు ఆయన నుండి తిరిగిపోయింది? ఇతంతయూ వారి గర్వం, మొండితనము బట్టియే. ద్వితీయోపదేశకాండము 6:10-12లో దేవుడు వారిని హెచ్చరించిన హెచ్చరికలు నెరవేర్పునకు వచ్చాయి. వారికి మేత దొరకగానే, వారు "తిని తృప్తి పొంది" "గర్వించి" దేవున్ని మరచిపోయారు. దేవునికి కృతజ్ఞత కలిగియుండాల్సింది పోయి "చూడు, మేమెంత సాధించామో" అని అనుకొని యుంటారు. వారు దేవున్ని "మరచిపోయారు"; వారి ఆశీర్వాదాల నిమిత్తం ఆయన్ను స్తుతించడం మానివేశారు.

> 7కాబట్టి నేను వారికి సింహమువంటివాడనైతిని; చిరుతపులి మార్గమున పొంచియున్నట్లు నేను వారిని పట్టుకొన పొంచియుందును. 8పిల్లలు పోయిన యెలుగుబంటి యొకని మీద పడునట్లు నేను వారి మీద పడి వారి రొమ్మును చీల్చివేయుదును; అడు సింహము ఒకని మ్రింగివేయునట్లు వారిని మ్రింగివేతును; దుష్ట మృగములు వారిని చీల్చివేయును. 9ఇశ్రాయేలూ, నీ సహాయకర్తనగు నాకు నీవు విరోధివై నిన్ను నీవే నిర్మూలము చేసికొనుచున్నావు.

హోషేయ చెప్పినట్లు వారు దేవున్ని మరచిపోవడం వారికి విపత్తే! వారినింతవరకూ ప్రేమించి రక్షించి కాపాడిన దేవుడు వారి యెడల యికను ప్రేమించే భర్తగా లేదా తండ్రిగా నుండకుండ వారి యెడల "సింహము," "చిరుతపులి," "ఎలుగుబంటి" వలె ఉంటాడు (13:7). అలంకార రూపంలో మాట్లాడుతూ "యెలుగుబంటి" ఒకనిమీద పడి వారిని "రొమ్మును"

చీల్చివేయుదును అని అంటున్నాడు (13:8). మరో మాటలో చెప్పాలంటే, దేవుడు వారిని నాశనం చేయనున్నాడు, ఆయన తీసుకురానున్న నాశనం బహు భయంకరమైనది.

ఇశ్రాయేలు దేవునికి వ్యతిరేకంగా నుండడం అంటే ప్రజలు తమకు తామే "నాశనాన్ని" కొని తెచ్చుకోవడం (13:9). వారి గర్వం, అవిశ్వాస్యత తీవ్రమైన ఫలాలన్నిచ్చింది:

> [ఇశ్రాయేలు] యొక్క ప్రధానమైన, ప్రాథమిక నేరం, తన స్వశక్తి యందలి మెద వంచని గర్వం ... అది మానవ నిర్మిత విగ్రహములలోను (1-2 వచనములు), బయలు సహాయంతో ఎదిగిన పంటలలోను (6 వచనము), లేదా సమరయ పట్టణపు రాజుల అధికారంలోనూ కనబడవచ్చు (10-11 వచనములు). ఇశ్రాయేలు జీవితమంతటిలోనూ మంచినే చేసి సహాయముగా నున్న ఆ సహాయమును వెనుదీసుకునేలా ఆ నేరం చేసింది (చూడండి కీర్తన 33:20; 70:6; 115:9-10; 121:1-2; 124:8). దీని వలన దేవుడు ఇశ్రాయేలు జీవితంలో సహాయముగా నుంచిన ఆ బండను, అనగా ఫిలిష్తీయుల బారినుండి ఇశ్రాయేలును కాపాడినప్పుడు సమూయేలు ఉంచిన దేవుని సహాయం అనబడిన బండను ఎబినేజరును ఇశ్రాయేలునుండి తీసివేసేలా చేసింది (1 సమూయేల 7:12).[6]

ఇశ్రాయేలు నుండి వెనుదిరిగి పోయిన దేవుడు "సహాయకుడు" ఎల్లప్పుడు ఇశ్రాయేలును కాచి, కాపాడే దేవుడు వారి నుండి వైదొలగిపోవడంతో ఇశ్రాయేలు ఆత్మీయ ఆత్మహత్యలోకి పడిపోయింది.

## ఇతరుల మీద ఆధారపడితే దేవుని చేత తిరస్కరించబడతాము (13:10, 11)

> [10]నీ పట్టణములలో దేనియందను నీకు సహాయము చేయకుండ నీ రాజు ఏమాయెను? - రాజును అధిపతులను నా మీద నియమించుమని నీవు మనవి చేసుకొంటివి గదా; నీ అధిపతులు ఏమైరి? [11]కాగా కోపము తెచ్చుకుని నీకు రాజును నియమించితిని; క్రోధము కలిగి అతనిని కొట్టివేయుచున్నాను.

ఇశ్రాయేలీయులు అనాలోచితముగా సైన్యము, కోటలపై ఎలా ఆధారపడ్డారో (చూడండి 10:13, 14), అలాగే, వారు రాజులు, అధిపతుల మీదను ఆధారపడ్డారు. వారు సైన్యం మీద నమ్మిక యుంచినట్లే రాజుల మీద వారుంచిన నమ్మకం కూడ వ్యర్థమైనది. "నీ రాజు ఏమాయెను?" అని ప్రవక్త అడుగుతున్న ప్రశ్న దేశాన్ని రక్షించమని రాజులకు సవాలు చేస్తుంది.[7] కానీ రానున్న ఆ నాశనం నుండి దాన్ని రక్షించడం సాధ్యం కాదు (13:10).[8]

ఇశ్రాయేలు మొదట రాజు కావాలని అడగిన సందర్భానికి హోషేయ వెళ్తున్నాడు. ఆ సంధర్భంలో "అన్ని దేశాల వలెనె" తమకూ రాజు కావాలని ప్రజలు అడిగరు (1 సమూయేలు 8:5). వారి విన్నపానికి దేవుడు సమ్మతిగా లేడు. ఎందుకంటే రాజును అడగడం ద్వారా వారు ఆయన పాలనను తిరస్కరిస్తున్నారు. అయితే రాజు ఉంటే వారికి కలిగే పర్యవసానం ఏమిటో వారికి వివరించిన తరువాత వారు కోరుకున్నది దేవుడు వారికి ఇచ్చాడు. వారు అడిగినది ఇవ్వడం దేవునికి ఇష్టంగా లేదు అని ఈ వాక్యం స్పష్టం చేస్తుంది. వారు అడిగిన విన్నపాన్ని ఆయన "కోపముతో" ఇచ్చాడు (13:11). తరువాతదిగా ఆయన దేన్నయితే "కోపముతో" ఇచ్చాడో దాన్ని "క్రోధముతో"[9] తీసివేస్తున్నాడని తెలిపాడు.

## మొండి తనము మరణపు ముల్లునకు నడిపిస్తుంది (13:12-14)

[12]ఎఫ్రాయిము దోషము నా యొద్ద ఉంచబడియున్నది. అతని పాపము భద్రము చేయబడి
యున్నది. [13]ప్రసూతి వేదనలు కలిగినట్లుగా అతనికి వేదన పుట్టును, పిల్ల పుట్టు సమయమున
బయటికి రాని శిశువైనట్టుగా అతడు బుద్ధిలేనివాడై వృద్ధికి రాడు. [14]అయినను పాతాళ
వశములోనుండి నేను వారిని విమోచింతును; మృత్యువు నుండి వారిని రక్షింతును. ఓ
మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? పశ్చాత్తాపము నాకు పుట్టదు.

మృత్యువు నుండి వారిని రక్షింతును. ఓ మరణమా, నీ విజయమెక్కడ? ఓ మరణమా, నీ ముల్లెక్కడ? పశ్చాత్తాపము నాకు పుట్ట ఇశ్రాయేలు యొక్క దోషములు భద్రము చేయబడి యుండడం అనేది (13:12) న్యాయ విమర్శ దినమందు ఇశ్రాయేలునకు వ్యతిరేకంగా అది సాక్షిగా నుండుటను చూపిస్తుంది. హోమర్ హైలీ ఇలా వివరిస్తున్నాడు, "మనుష్యులు ధనాన్ని లెక్కపెట్టి తమ సంచిలో వాటిని దాచినట్లు, దేవుడు ఎఫ్రాయిము దోషములను లెక్కించి వాటిని భద్రము చేశాడు. అవి విమర్శ నిమిత్తం ఆయన ఎదుట ఉన్నవి."[10]

తరువాత హోషేయ అలంకారములను మారుస్తున్నాడు. ఇశ్రాయేలును తన తల్లి గర్భములో నుండి బయటకు రాకుండా, లోన ఉండి బాధ కలిగించు శిశువుతో పోల్చుతున్నాడు (13:13).[11] ఈ ఉపమానం ద్వారా ఈ సందేశం వింటున్నవారు ఇశ్రాయేలు మొండితనాన్ని ఎంతో స్పష్టంగా అర్థం చేసుకొని యుంటారు. శిశువు బయటకు వచ్చేందుకు తిరస్కరిస్తునట్లే ఇశ్రాయేలు పశ్చాత్తాప పడేందుకు తిరస్కరిస్తుంది.

14వ వచనంలోని మొదటి రెండులైన్లు ఒక ప్రశ్నను అడుగుతున్నాయి: దేవుడు ఇశ్రాయేలును షిహోలు (పాళం) లేదా మరణం లేదా పాతాళ లోకం నుండి తప్పించగలడా? చివరి లైను ఈ ప్రశ్నకు వ్యతిరేక అర్థాన్నిస్తుంది. వారికి నియమింపబడిన నాశనం నుండి ఆయన వారిని విడిపింపడు. వారి మీద యిక ఆయన కనికరం చూపించడు. జాన్ టి. విల్లిస్ ఇలా వ్రాస్తున్నాడు, "తన ప్రజలను నాశనం నుండి తప్పించడానికి బదులు ఆయన వారిని ఒంటరి వారిని చేసి అందులోకి వారిని నెట్టివేస్తాడు" దీనికి తోడు హోషేయ 13:14 వాక్యాన్ని అతడు ఉదహరిస్తున్నాడు.[12] ఇతరులు ఈ వాక్యాన్ని సానుకూల దృక్పథంతో చూస్తున్నారు. ఇశ్రాయేలు చెర తరువాత తిరిగి లేవడమును గూర్చినదిగా దీన్ని చెప్తున్నారు. 13:14లోని ఆఖరు మాటను వారు అక్షరార్థముగా తీసుకుంటున్నారు. "పశ్చాత్తాపము నా దృష్టికి దూరముగా ఉన్నది"[13] (చూడము KJV). దేవుడు ఇశ్రాయేలకు ఎన్నో వాగ్దానములు చేసి యున్నాడని, ఆ వాగ్దానముల విషయమై ఆయన "పశ్చాత్తాపపడుడని" వారు వ్యాఖ్యానిస్తున్నారు.[14] అపొస్తులుడైన పౌలు ఈ వచనాన్ని 1 కొరింథీయులకు 15:55లో ఉదహరిస్తూ క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, మృతులు లేచినప్పుడు దీని అంతిమ నెరవేర్పు ఉంటుందని చెప్తున్నాడు.

## తిరుగుబాటుతనం నాశనమునకు నడిపిస్తుంది (13:15, 16)

[15]నిజముగా ఎఫ్రాయిము తన సహోదరులలో ఫలాభివృద్ధి నొందును. అయితే తూర్పు గాలి
వచ్చును, యెహోవా పుట్టించు గాలి అరణ్యములోనుండి లేచును; అది రాగా అతని నీటిబుగ్గలు
ఎండిపోవును, అతని ఊటలు ఇంకిపోవును, అతని ధననిధులను అతనికి ప్రియమైన
వస్తువులన్నిటిని శత్రువు కొల్లపెట్టును. [16]షోమ్రోను తన దేవుని మీద తిరుగుబాటు చేసెను గనకు
అది శిక్షనొందును, జనులు కత్తి పాలగుదురు, వారి పిల్లలు రాళ్ళకువేసి కొట్టబడుదురు,

గర్భిణి స్త్రీల కడుపులు చీల్చబడును.

ఇశ్రాయేలు, కొంత కాలము తన "సహోదరులలో[15] వర్ధిల్లుతుంది"[16] నీటిలో నున్న మొక్క వలె అది ఫలిస్తుంది; అయితే అరణ్యములో నుండి "తూర్పు గాలి" రాగా అతని "నీటి బుగ్గలు," అతని వృద్ధికి కారణమైన అవి ఎండిపోతాయి (13:15). అవి లేకుండా నీరు లేని మొక్క ఎండిపోయినట్లు దేశము ఎండిపోతుంది.

"తూర్పు గాలి" యొక్క గుర్తింపు దాని క్రియలలో కనబడుతుంది: "అతని ధననిధులను, అతనికి ప్రియమైన వస్తువులను అది కొనిపోతుంది." తూర్పు నుండియే అష్షూరు సైన్యం ఇశ్రాయేలు మీదకు దండెత్తి వచ్చింది;[17] క్రూరులైన వీరు ఇశ్రాయేలును చెరపట్టి వారితో పాటు ఇశ్రాయేలు ధన నిధులన్నిటిని కొల్లపెట్టిపోయారు. ఇతర ప్రవచనాల్లోనే ఈ ప్రవచనం అష్షూరు చెరను గురించి చెప్తుంది.

అష్షూరీయులు ఉత్తర రాజ్యంపై దండెత్తి వచ్చినప్పుడు "షోమ్రోను [సమరయ][18] శిక్షనొందుతుంది." ఎందుకంటే అది తన దేవుని మీద తిరుగుబాటు చేసింది. అందుకు ప్రతిఫలంగా దాని జనులు కత్తిపాలయ్యారు. నిస్సహాయులైన ప్రజలు భయంకరంగా చంపబడ్డారు. నిజానికి ప్రాంత కాలపు యుద్ధసైన్యములు తమ శత్రువు మీద పగతీర్చుకునే క్రమంలో పిల్లలను చంపి, గర్భిణి స్త్రీల గర్భమును చీల్చేవారు (13:16).[19] ఇశ్రాయేలు యొక్క భవిష్యత్తులో ఉన్న భయంకర వాస్తవము ఇది.

## అన్వయింపు
## హోషేయ 13

### "నేను తప్ప రక్షకుడు లేడు" (13:4)

ఇశ్రాయేలు చరిత్ర ఆరంభం నుండి దేశమునకు తాను ఒక్కడినే దేవుడనని, తానే "రక్షకుడని" దేవుడు హోషేయ ద్వారా ప్రజలకు గుర్తు చేస్తున్నాడు. ఆయన ఇశ్రాయేలును ఐగుప్తు నుండి విడిపించాడు, అరణ్యములో ఆయన వారిని పదే పదే కాపాడాడు. వారు దప్పి చేతను, ఆహారం లేకుండను ఉన్నప్పుడు శత్రువుల నుండి రక్షించాడు. నిజానికి ఆయనే వారి ఏకైక రక్షకుడు.

ఈ చివరి దినాల్లో మనకూ రక్షకుడున్నాడు. ఆయన మన నిమిత్తం మన పాపముల నుండి మనలను రక్షించేందుకు వచ్చిన యేసు క్రీస్తు (మత్తయి 1:21; 26:28; లూకా 19:10). అంతేగాకుండా ఆయన ఒక్కడే రక్షకుడు: ఆయనే దేవుని యొద్దకు మార్గం (యోహాను 14:6), "ఆయన తప్ప మరి ఎవరి ద్వారాను రక్షణ లేదు" (అపొస్తలుల కార్యములు 4:12ఎ).

ఈ విధంగా చెప్తే ఈనాడు ప్రజలకు అది అయిష్టంగా ఉండవచ్చు. అయితే, హోషేయ దినములలోని ఇశ్రాయేలీయులకు, ప్రత్యేకించి దేవునితో పాటు అన్యదేవతలనూ ఆరాధించే వారికి నేను తప్ప వేరే దేవుడు లేడు అన్న దేవుని మాటలు అయిష్టంగానే ఉండి ఉంటాయి. ఇటువంటి కఠిన నిబంధనకు లోబడేందుకు వారు వ్యతిరేకించారు. వారి ఆరాధనను అన్నిటికి విస్తరింపజేయాలనుకున్నారు. వారి ఆరాధన దేవునికి వెళ్ళింది, అలాగే బయలు దేవతకూ వెళ్లింది, దాని ఫలితం ఏమిటి? వారు శిక్షనొందారు, దేశం నాశనమైంది!

మరయితే, యేసుక్రీస్తు ఒక్కడే రక్షకుడని నమ్మని ఈనాటి ప్రజల విషయం ఏమిటి?

### తృప్తి మరుపుకు కారణమైనప్పుడు (13:5, 6)

"మహా యెండకు కాలిన అరణ్యములో నిన్ను స్నేహించినవాడను నేనే. తరువాత వారికి మేత దొరకగా వారు తిని తృప్తిపొందిరి; తృప్తిపొంది గర్వించిన నన్ను మరచిరి" (13:5, 6) అని దేవుడు హోషేయ ద్వారా మాట్లాడుతున్నాడు. ఇశ్రాయేలు అరణ్యములో అవసరతలోనున్నప్పుడు, వారు దేవుని సహాయాన్ని వెదికారు; వారాయన మీద ఆధారపడ్డారు. అయితే వారు వాగ్దాన దేశంలో స్థిరపడిన తరువాత, వారి పంటలు వారు పండించుకుని, పశు సమృద్ధి చేసుకున్నారు. వారు వృద్ధి చెంది వారి విజయాన్ని బట్టి గర్వించారు. అయితే వారు దేవున్ని మరిచిపోయారు. అటువంటది జరుగుతుందని దేవుడు ఇదివరకే హెచ్చరించాడు (ద్వితీయోపదేశకాండము 8:14). వారు దేవున్ని మర్చిపోయినందకు ప్రతిఫలంగా వారు నాశనం చెందారు (ద్వితీయోపదేశకాండము 8:19).

మనం తృప్తి పడిన తరువాత దేవున్ని మరచిపోకుండా జాగ్రత్తపడాలి. ఉదాహరణకు మనం అనారోగ్యం కలిగియున్నప్పుడు దేవుని వైపు తిరిగి ఆరోగ్యం కోసం ఆయన్ను వేడుకుంటాము; అయితే ఆరోగ్యం పొందుకోగానే, మన స్థితి విషయమై తృప్తి చెందగానే, మనకు ఆరోగ్యానిచ్చిన వానిని మరచి పోతుంటాము. మనకు కష్టాలు వచ్చినప్పుడు దేవుని సహాయాన్ని అడుగుతాము. అయితే స్థితులన్నీ చక్కపడగానే మన అవసరతలు తీర్చిన దేవున్ని మరిచి పోతుంటాము.

తృప్తి చెందడం అనేది ఆత్మీయతకు శత్రువు వంటిది. అది అలా ఉండకూడదు. (1) మన తృప్తికి కారణమైన సమృద్ధికి దేవుడే ఆధారము అని మనం గుర్తించాలి. అప్పుడు మనం గర్వించము అంతే గాకుండా ఆయన చేసిన ప్రతిదానికి కృతజ్ఞత చెల్లించడమును నేర్చుకోవాలి. (2) మనకు ఇయ్యబడిన సమృద్ధి ఇతరులతో పంచుకునేందుకే అని మనం గర్తించాలి. అప్పుడు వారికి తృప్తి కలుగుతుంది. అప్పుడు దేవుడూ సంతోషపడుతాడు.

---

సూచనలు

[1]Homer Hailey, *A Commentary on the Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1972), 178. [2]"మరణాన్ని నైతిక క్షీణతగా చెప్పవచ్చు లేదా [పాత నిబంధనలో] కష్టాలు అనేవి మరణానికి పోల్చబడ్డాయి. లేదా అన్నిటికంటే ముఖ్యముగా 'ప్రవచన నెరవేర్పు,' అంటే అది రానున్నది అయినా తప్పకుండా నెరవేరేది" (Dennis J. McCarthy, "Hosea," in *The Jerome Biblical Commentary*, ed. Raymond E. Brown, Joseph A. Fitzmyer, and Roland E. Murphy [Englewood Cliffs, N.J.: Prentice-Hall, 1968], 263). [3]"దూడలను ముద్దు పెట్టుకోవడం" అంటే వారి "ఆరాధనకు వాటిని కేంద్రంగా చేయడము ('ముద్దు' పెట్టుకోవడం అనేది బయలునకు ఆరాధన సమర్పణను చూపిస్తుంది చూడండి 1 రాజులు 19.18)" (A. A. Macintosh, *Hosea*, International Critical Commentary [Edinburgh: T & T Clark, 1997], 524). Homer Hailey ఇలా చెప్తున్నాడు, "దూడను ముద్దుపెట్టుకోవడం లేదా చెయ్యికి ముద్దును ఇవ్వడం అనేది అన్యదేవతారాధనను చూపిస్తుంది ... (చూడండి యోబు 31:27; 1 రాజులు 19:18)" (Hailey, 179). [4]12:9తో పోల్చండి. ఇశ్రాయేలు "ఐగుప్తులో నున్నప్పటినుండి దేవుడు వారికి దేవుడై యున్నాడు." ఐగుప్తు నుండి వారు విడుదలయిన తరువాత దేశముతో ఆయన నిబంధన చేసుకున్నారు. అప్పుడు ఇశ్రాయేలు ఆయనకు లోబడియుంటే, వారాయనకు "సమస్త జనములలో స్వాస్థ్యముగా" ఉంటారని ఆయన చెప్పాడు (నిర్గమకాండము 19:5). [5]"అరణ్యములో నిన్ను ఎరిగియున్నాను" అని NKJVలో ఉండగా, "అరణ్యములో నిన్ను ఎరిగినవాడను

నేనే" అని RSV చెప్తుంది. G. I. Davies ఇలా చెప్తున్నాడు, "LXXలో 'నేను నిన్ను కాచియున్నాను' అని ఉంది. ఇది హెబ్రీ వాక్యమునకు కొంచెం భిన్నంగా ఉండగా, దీన్ని అనేక మంది MT [Masoretic Text] కంటె అధికమైనదిగా చెప్తారు ...: ఇది 6వ వచనానికి నడిపిస్తూ అదే క్రియనుపయోగించిన 4:16ను గుర్తుచేస్తుంది. *ఎరిగియుండడం* అన్నదే సరైనది అయినా అందులోనూ 'శ్రద్ధ చూపడం' అన్న అర్థాలున్నాయి (చూడండి కీర్తనల 1:6; నహూము 1:7 ...), కాబట్టి అర్థంలోని వ్యత్యాసం ప్రధానం కాదు" ఆధునిక అనువాదకులు NASBతో అంగీకరిస్తారు. (G. I. Davies, *Hosea*, New Century Bible Commentary [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1992], 289). [6]David Allan Hubbard, *Hosea: An Introduction and Commentary,* The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1989), 218-19. [7]నిజానికి ఇశ్రాయేలు ఆఖరి రాజు పేరు హోషేయా, ఆ పేరుకు అర్థం "రక్షణ" అయినప్పటికి అష్షూరు చెరనుండి దేశాన్ని "రక్షించ" లేకపోయాడు. [8]ఆ సమయంలో ఇశ్రాయేలునకు రాజు లేదన్నది భావం కాదు, రాజు ఎవరైనా రాబోవు ఉగ్రత నుండి దేశాన్ని రక్షించలేదన్నది సత్యము. (Paul T. Butler, *The Minor Prophets: The Prophets of the Decline-Obadiah, Joel, Jonah, Amos, Hosea,* Bible Study Textbook Series [Joplin, Mo.: College Press, 1968], 573.) [9]రాజు కొనిపోబడడం అనేది సంయుక్త దేశం విడిపోయేందుకు దేవుడు అనుమతించాడని చెప్తుంది. మరో రెండు సాధ్యతలు ఏమంటే (1) హోషేయ ఉత్తర రాజ్యంలోనున్న రాజు లేదా రాజులు గురించి చెప్తున్నాడు, (2) అష్షూరీయుల ముట్టడి తరువాత ఇశ్రాయేలుకు రాజు ఉండబోడు అనే భవిషత్తు విషయాన్ని అతడు చెప్పుచుండవచ్చు (లేదా మరలా వారికి యిక రాజు ఉండడు). అలా అయితే దీన్ని 13:1తో పోల్చవచ్చు. ఇక్కడ ఇశ్రాయేలుకు మరణం సంభవించినట్లు కనబడుతుంది. [10]Hailey, 181.

[11]CEV ఇలా అనువదిస్తుంది, "సరైన సమయంలో జన్మించేందుకు తిరస్కరించే బుద్ధిలేని శిశువు వంటి వాడవు." వచనంలోనే అలంకారముల మార్పు అనేది కనబడుతుంది. మొదటి లైనులో ప్రసవ వేదన పడుతున్న తల్లితో ఇశ్రాయేలు పోల్చబడింది (ఇశ్రాయేలునకు రానున్న వేదన), తరువాత రెండు, మూడు లైనులు శిశువు ప్రసవాన్ని చెప్తున్నాయి. (Butler, 574.) మొదటి లైను ప్రసవం కాని శిశువుకు అన్వయించబడుతుంది: "ప్రసవ వేదనలు" శిశువు జననానికి గుర్తు – దాన్నే అతడు ఎరుగనట్లున్నాడు. [12]John T. Willis, *My Servants the Prophets,* vol. 1, The Way of Life Series (Abilene, Tex.: Biblical Research Press, 1971), 80. [13]Leon J. Wood, "Hosea," in *The Expositor's Bible Commentary*, vol. 7, *Daniel-Minor Prophets*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1985), 222. KJV గాకుండా ఇతర అనువాదాల్లో ఈ లైను NASB వలె ఉంటుంది. ఉదాహరణకు, "కనికరం నా దృష్టికి దూరంగా ఉంది" అని NKJVలో ఉంది. [14]ఇది ఇక్కడినుండి తీసుకోబడింది James Burton Coffman, *Commentary on the Minor Prophets*, vol. 2, *Hosea, Obadiah, and Micah*, rev. ed. (Austin, Tex.: Firm Foundation Publishing House, 1986), 219-22. Hailey ఇలా వ్రాస్తున్నాడు, "ఇది నాశనమైన దేశమునకు దేవుని వాగ్దానం. వారు చెరలోకి వెళ్ళినా, దుఃఖం సల్పినా దేవుడు వారిని విడిపిస్తాడు; చెరనుండి విడిపిస్తాడు" (Hailey, 181). మరో వాదన ఏమంటే, పౌలు దీన్ని క్రీస్తు పునరుత్థానం గురించి చెప్తున్నాడు. దీంట్లో ఈ వాక్యం ప్రవచనాత్మకంగా సానుకూలంగా మాట్లాడుతుంది (క్రీస్తు పునరుత్థానం), కాబట్టి దీని ప్రాథమిక భావం కూడా సానుకూలంగా ఉండవచ్చు (ఇశ్రాయేలు అలంకార పునరుత్థానం). అయితే, ఇటువంటి భావన ఎంచలేము. క్రొత్త నిబంధన గ్రంథకర్తలు పాతనిబంధన ప్రవచనాలను ఆదిమ అర్థంతో సంబంధం లేకుండా వాడారు. [15]ఇశ్రాయేలు యొక్క "వృద్ధి" లేదా "వర్ధిల్లడం" ఫలభరితం అనేది పదాలకు సంబంధించినది, "ఎఫ్రాయిము" (13:12) అంటే "ఫలభరితం" (చూడండి ఆదికాండము 41:52). [16]మరో అనువాదం ఏమంటే, ఇశ్రాయేలు "తన సోదరులలో వృద్ధి చెందుతాడు." చూడండి KJV; NKJV; NIV; REB; NAB; NJB. NRSVలో "జనములలో" అని ఉంది. అర్థం ఏదైనా ఒకటే. [17]ఉదాహరణకు, Charles T. Kraft ఇలా వ్రాస్తున్నాడు, "*తూర్పున పుట్టుగాలి* ... అష్షూరు అతని *ధననిధులను వెలగలవాటి నన్నిటిని కొనిపోతుంది*" (Charles T. Kraft, "The Book of Hosea," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon [Nashville: Abingdon Press, 1971], 459). [18]ఉత్తర రాజ్యపు రాజధాని సమరయ, ఇక్కడ దేశానంతటిని చూపిస్తుంది. [19]చూడండి 2 రాజులు 8:12; 15:16. Leon J. Wood ఇలా వ్రాస్తున్నాడు, 16వ వచనంలోని "విపరీతాలు అర్కియాలజిలో వెల్లడైన అష్షూరీయులకు సంబందించిన వాస్తవాలే" (Wood, 222).